# బిడ్డకు తల్లిపాలు శ్రీరామరక్ష

సమావేశంలో మాట్లాడుతున్న జిల్లా అధికారిణి వెంకటేశ్వరమ్మ

వికారాబాద్, ఆగస్టు 1: బిడ్డకు తల్లిపాలు శ్రీరామరక్ష అని, తల్లి పాలు తాగించడం వల్ల బిడ్డకు రోగ నిరోధక శక్తి పెరుగుతుందని జిల్లా సంక్షేమ అధికారిణి వెంకటేశ్వరమ్మ అన్నారు. గురువారం మహిళలు, పిల్లలు, దివ్యాంగులు , వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో ప్రపంచ తల్లిపాల వారోత్సవాలు వికారాబాద్ పట్టణంలోని రాజీవ్ గృహకల్ప కాలనీలోని అంగన్‌వాడీ సెంటర్లో ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ తల్లిపాల వారోత్సవాలు ప్రతి సంవత్సరం ఆగస్టు నెల ఒకటి నుంచి ఏడు వరకు ప్రతి అంగన్‌వాడీ సెంటర్‌లోనూ జరుపుతామన్నారు. బిడ్డ పుట్టిన గంట లోపుతల్లిపాలు తాగించాలన్నారు. ఈ కార్యక్రమం లో వికారాబాద్ ఐసీడీఎస్ సూపర్‌వైజర్ శాలిని, అంగన్‌వాడీ టీచర్ మనోహర పాల్గొన్నారు.

# స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయం

విద్యార్థులకు కిట్స్ పంపిణీ చేస్తున్న ఎంఈవో సంస్థ ప్రతినిధులు

కులకచర్ల, ఆగస్టు 1: స్వచ్ఛంద సంస్థ సేవలు అభినందనీయమని కులకచర్ల ఎంఈఓ అబీబ్ హైమద్ అన్నారు. గురువారం చౌడాపూర్ మండల పరిధిలోని మరికల్, బంగ్రంపల్లి గ్రామాల్లోని ప్రాథమిక పాఠశాలల్లో అంకిత స్వచ్ఛంద సంస్థ ఆధ్వర్యంలో గ్రీన్ సోల్ ఫౌండేషన్ సహకారంతో విద్యార్థులకు ఉచితంగా కిట్స్ (బ్యాగులు, మ్యాట్లు, చెప్పులు) అందజేశారు. ఈ కార్యక్రమంలో అంకిత స్వచ్ఛంద సంస్థ జిల్లా కో ఆర్డినేటర్ ప్రకాశ్‌కుమార్, హెచ్ఎం సర్వమంగళ, ప్రధానోపాధ్యాయులు నారాయణ, సత్యనారాయణ, ఉపాధ్యాయులు మం జుల, అపర్ణ, అయూబ్ ఖాన్, సీఆర్పీ విజయ్, సంస్థ కో ఆర్డినేటర్ రవి పాల్గొన్నారు.

# రిజర్వేషన్లలో ముదిరాజ్‌లకు న్యాయం చేయాలి

తహసీల్దార్‌కు వినతి పత్రం అందజేస్తున్న ముదిరాజ్ సంఘం నాయకులు

దోమ, ఆగస్టు 1: జనాభా ప్రాతిపదికన ముదిరాజ్‌లకు రిజర్వేషన్లు కల్పించాలని మండల ముదిరాజ్ సంఘం నాయకులు గురువారం తహసీల్దార్‌కు పురుషోత్తంకు వినతి పత్రం అందజేశారు. బీసీ (డీ) నుంచి ఏ కు మార్చిన జీవో ఎంఎస్ నెం15ను లో మార్పులు చేసి రిజర్వేషన్లు కల్పించాలి కోరారు. కాంగ్రెస్ పార్టీ కామారెడ్డి ఎన్నికల ప్రచారంలో ఇచ్చిన బీసీ డిక్లరేషన్ వాగ్దానాన్ని అమలు చేయాలని కోరారు. ఈ కార్యక్రమంలో మండల అధ్యక్షుడు చందు, సంజీవ్‌కుమార్, మల్లేశం, సాయి, ముదిరాజ్ యువకులు పాల్గొన్నారు.

# నాటుసారా కేసులో ఐదుగురు బైండోవర్

నిందితులను తహసీల్దార్ ముందు బైండోవర్ చేసిన ఎక్సైజ్ పోలీసులు

పెద్దేముల్, ఆగస్టు 1: నాటుసారా తయారుచేయడం, విక్రయించడం, రవాణా చేయడం చట్టరీత్యా నేరమని తాండూరు ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ హెచ్చరించారు. గురువారం జిల్లా ఎక్సైజ్ సూపరింటెండెంట్ విజయ భాస్కర్‌గౌడ్ ఆదేశానుసారం అసిస్టెంట్ ఎక్సైజ్ సూపరింటెండెంట్ శ్రీనివాస్‌రెడ్డి ఆధ్వర్యంలో తాండూరు, మోమిన్‌పేట్ ఎక్సైజ్ పోలీసులు సంయుక్తంగా దాడులు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ రచ్చకట్ట తండా, పాషాపూర్ తండా, తట్టేపల్లి తండా గ్రామాల్లో మెరుపుదాడులు నిర్వహించి ఐదుగురిని పెద్దేముల్ మండల తహసీల్దార్ ముందు బైండోవర్ చేసినట్లు తెలిపారు. దాడుల్లో రెండు లీటర్ల నాటుసారా, 50 లీటర్ల బెల్లం పానకం, పది కేజీల నల్ల బెల్లం స్వాధీనం చేసుకున్నట్లు తెలిపారు. ఒకరిపై ఎక్సైజ్ యాక్టు ప్రకారం కేసు నమోదు చేసి, నలుగురిని అనుమానితులుగా గుర్తించినట్లు తెలిపారు. అందులో రాథోడ్ రమేశ్ ,రాథోడ్ శాంతీబాయి, రాథోడ్ సక్కుబాయి, రాథోడ్ ఖీర్యా నాయక్‌లు రచ్చకట్టతండా గ్రామం, ముడావత్ లక్ష్మణ్ పాషాపూర్ గ్రామానికి చెందిన వ్యక్తిగా పోలీసులు గుర్తించారు. అనంతరం రచ్చకట్ట తండా ఎక్సైజ్ సీఐ బాలగంగాధర్ ఆధ్వర్యంలో ప్రజా చైతన్య సమా వేశాన్ని ఏర్పాటు చేసి నాటుసారా తాగటం వలన కలిగే నష్టాలను గ్రామస్తులకు వివరించారు. ఈ దాడుల్లో ఎక్సైజ్ ఎస్ఐ నిజాముద్దీన్,సిబ్బంది భీమయ్య,సుల్తాన్,మహేశ్,రవి కిశోర్, మోమిన్ పేట్ ఎక్సైజ్ సీఐ సహదేవుడు, ఎస్ఐ రేఖ, సిబ్బంది నర్సింహులు, జ్ఞానేశ్వర్, ఏలీషా రాణి పాల్గొన్నారు.

# ఓపెన్ డిగ్రీలో అడ్మిషన్లు ప్రారంభం

వికారాబాద్ ఆగస్టు 1.. డాక్టర్ బీ.ఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీ డిగ్రీ ప్రథమ సంవత్సరంలో చేరుటకు అడ్మిషన్లు తీసుకుంటున్నట్లు వికారాబాద్ ఎస్ఏపీ కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మందారిక, అధ్యయన కేంద్రం కోఆర్డినేటర్ మల్లారెడ్డి గురువారం ఓ ప్రకటనలో తెలిపారు. 2024 –25 విద్య సంవత్సరానికి గాను బీఆర్ అంబేద్కర్ ఓపెన్ యూనివర్సిటీలో బీ ఏ, బీకాం, బీఎస్సీ కోర్సులలో ప్రథమ సంవత్సరం చేరుటకు అవకాశం ఉందన్నా రు. అడ్మిషన్లు ఈనెల 18 వరకు అవకాశం ఉందన్నారు. రెండు సంవత్సరాల ఇంటర్మీడియట్, ఓపెన్ ఇంటర్, సమానమైన డిప్లమా చేసినవారు అర్హులున్నారు. ఆన్ లైన్ , మీ సేవ ద్వారా రిజిస్ట్రేషన్ చేసుకుని అధ్యయన కేంద్రంలో సర్టిఫికెట్లు వెరిఫికేషన్ తప్పనిసరిగా చేయించుకోవా లన్నారు. ఆన్ లైన్ లో నిర్ధారించిన ఫీజు చెల్లించవలసి ఉంటుందని తెలిపారు. ద్వితీయ సంవ త్సరంలో చదివేవారు ఈనెల 18 లోగా వారి ట్యూషన్ ఫీజు చెల్లించుకునే అవకాశం కల్పిం చామన్నారు. వివరాలకు అధ్యయన కేంద్రం సెల్ నెంబర్ 9440 51 2625ను సంప్రదించాలన్నారు.

# భగ్గుమన్న బీఆర్ఎస్

- వికారాబాద్ జిల్లా వ్యాప్తంగా సీఎం దిష్టిబొమ్మల దహనం
- సబితారెడ్డికి బహిరంగంగా క్షమాపణలు చెప్పాలని డిమాండ్
- మహిళా ఎమ్మెల్యేలను అవమానించడంపై ఆందోళన

పరిగిలో రోడ్డుపై బైఠాయించి నిరసన తెలుపుతున్న నాయకులు

తాండూరు: సీఎం దిష్టిబొమ్మను దహనం చేస్తున్న బీఆర్ఎస్ నేతలు

వికారాబాద్: సీఎం దిష్టిబొమ్మ దహనాన్ని అడ్డుకుంటున్న పోలీసులు

పరిగి, ఆగస్టు 1: మహిళా ఎమ్మెల్యేలను అవమానించడమే ప్రజాపాలన అని పరిగి మున్సిపల్ చైర్మన్ ముకుంద అశోక్, పీఏసీఎస్ చైర్మన్ కొప్పుల శ్యాంసుందర్‌రెడ్డి, మార్కెట్ కమిటీ మాజీ చైర్మన్ ఎ.సురేందర్, మాజీ ఎంపీపీ కరణం అరవిందరావు, బీఆర్ఎస్ సీనియర్ నాయకులు మేడిద రాజేందర్, బి.ప్రవీణ్ కుమార్‌రెడ్డి ప్రశ్నించారు. అసెంబ్లీలో బీఆర్ఎస్ ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క చేసిన అనుచిత వ్యాఖ్యలకు నిరసనగా గురువారం పరిగిలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ రాష్ట్రంలో అరాచక పాలన సాగుతుందని విమర్శించారు. మహిళా ఎమ్మెల్యేలను అవమానించడం ఏ మాత్రం సమంజసం కాదని పేర్కొన్నారు. మహిళా ఎమ్మెల్యేలను అవమానించడమంటే రాష్ట్రంలోని మహిళలందరినీ అవమానించడమన్నారు. ఎన్నికల సందర్భంగా ఇచ్చిన హామీల అమలులో పూర్తిగా విఫలమైన కాంగ్రెస్ ప్రభుత్వం బీఆర్ఎస్ నాయకులను అవమానించడం, లేనిపోని మాటలతో దూషించడమే పనిగా పెట్టుకుందన్నారు. పాలన చేతగాని కాంగ్రెస్ ప్రజలను కష్టాలకు గురి చేస్తుందని విమర్శించారు. ఇప్పటికైనా సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలు క్షమాపణలు చెప్పాలని వారు డిమాండ్ చేశారు. బీఆర్ఎస్ నాయకులు సీఎం దిష్టిబొమ్మ దహనం చేస్తుండగా పోలీసులు అడ్డుకునే ప్రయత్నం చేశారు. బహార్‌పేట్‌లోని ప్రధాన రహదారిపై బీఆర్ఎస్ నాయకులు బైఠాయించడంతో వాహనాలు నిలిచిపోయాయి. ఈ కార్యక్రమంలో మాజీ ఎంపీటీసీ కె.వెంకట్‌రాంరెడ్డి, మాజీ సర్పంచ్‌లు పటేల్ జగదీశ్వర్, నల్క జగన్, జంగయ్య, శ్రీనివాస్, కౌన్సిలర్ ఎదిరె క్రిష్ణ, బీఆర్ఎస్ నాయకులు బి.రవికుమార్, మౌలానా, తాహెర్‌అలీ, నయీమ్, దుంపలి వెంకటేశ్ పాల్గొన్నారు.

**తాండూరు:** అసెంబ్లీ సాక్షిగా బీఆర్ఎస్ మహిళా ఎమ్మెల్యేలపై సీఎం రేవంత్‌రెడ్డి చేసిన వ్యాఖ్యలపై తాండూరు నియోజకవర్గంలో బీఆర్ఎస్ నేతలు భగ్గుమన్నారు. గురువారం తాండూరు పట్టణంలో ధర్నా చేశారు. సీఎం రేవంత్‌రెడ్డి డౌన్ డౌన్ అంటూ దిష్టి బొమ్మ దహనం చేశారు. బీఆర్ఎస్ నేతలను, కార్యకర్తలను పోలీసులు అదుపులోకి తీసుకున్నారు. పోలీసుల తీరుపై కూడ బీఆర్ఎస్ నేతలు భగ్గుమన్నారు. ఈ సందర్భంగా బీఆర్ఎస్ నేతలు రాజుగౌడ్, విఠల్‌రెడ్డి, రవీందర్‌రెడ్డి, నర్సింహులు తదితరులు మాట్లాడుతూ శాసన సభలో విపక్షం గొంతునొక్కడం పద్ధతి కాదన్నారు. మహిళా ఎమ్మెల్యేలపై సీఎం ఇష్టం వచ్చినట్లు మాట్లాడడం బాధాకరమన్నారు. ఆడబిడ్డలకు వెంటనే క్షమాపణ చెప్పాలన్నారు. సీఎం క్షమాపణ చెప్పేవరకు వదిలిపెట్టమన్నారు. కాంగ్రెస్ ఇచ్చిన హామీలను మరిచి మహిళ నేతలపై విరుచుకు పడడం ఏమిటని ప్రశ్నించారు. కాంగ్రెస్ పాలనలో జరుగుతున్న అన్యాయం, అక్రమాలను ప్రజలు గుర్తిస్తున్నారని వెంటనే సరైన గుణపాఠం ఉంటుందని తెలిపారు.

**వికారాబాద్:** మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితారెడ్డికి సీఎం బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ పట్టణ అధ్యక్షుడు ప్రభాకర్‌రెడ్డి డిమాండ్ చేశారు. ఆడబిడ్డలపై సీఎం వ్యాఖ్యలకు నిరసనగా వికారాబాద్ పట్టణం లోని ఎన్టీఆర్ చౌరస్తాలో బీఆర్ఎస్ నాయకులు ధర్నా చేశారు. అంత కు ముం దు మాజీ ఎమ్మెల్యే మెతుకు ఆనంద్ ఇంటి వద్ద నుంచి రేవంత్ రెడ్డి దిష్టి బొమ్మతో ర్యాలీ తీశారు. ఈ సందర్భంగా ప్రభాకర్ రెడ్డి మాట్లాడుతూ తెలం గాణ సంస్కృతిలో ఆడబిడ్డలకు ప్రత్యేక గౌరవం, స్థానం ఉందన్న కనీస సోయి లేకుండా ఆడబిడ్డలను నమ్ముకుంటే ఆగమైతావంటూ, ఆడబిడ్డలను నమ్ము కుంటే ముంచుతారంటూ... జీవితం బస్టాండ్ పాలవుతుందంటూ సీఎం తన స్థాయి మరిచి చేసిన వ్యాఖ్యలను ఖండించారు. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్ గోపాల్, పీఏసీఎస్ చైర్మన్ పాండు, పార్టీ యువజన విభాగం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి రాజేందర్‌గౌడ్, నాయకులు దేవదాస్, అశోక్, రామ్ రెడ్డి, పాల్గొన్నారు.

**పూడూరు:** అసెంబ్లీ సమావేశాల్లో మహిళా ఎమ్మెల్యేలను కించపరిచేలా మాట్లాడిన సీఎం రేవంత్‌రెడ్డి క్షమాపణ చెప్పాలని బీఆర్ఎస్ నాయకులు డిమాండ్ చేశారు. గురువారం పూడూరు మండల కేంద్రంలో అంబేద్కర్ చౌరస్తా వద్ద బీఆర్ఎస్ నాయకులు సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేశారు. ఈ సందర్భంగా మాజీ ఎంపీపీ మల్లేశం మాట్లాడుతూ గతంలో ఏ ముఖ్యమంత్రి కూడా అసెంబ్లీలో మహిళలను కించపరిచేలా మాట్లాడలేదని పేర్కొన్నారు.

అసెంబ్లీలో మహిళలను అవమాన పరిచే విధంగా మాట్లాడిన ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని డిమాండ్ చేశారు. కార్యక్రమంలో పార్టీ నాయకులు హరీశ్వర్ రెడ్డి, నరసింహ చారి. బసవరాజ్ గౌడ్, శేఖర్, అనిల్, సతీశ్, మహేశ్ కుమార్, శ్రీనివాస్, ప్రవీణ్ తదితరులు ఉన్నారు

**కొడంగల్:** కొడంగల్ నియోజకవర్గంలోని దౌల్తాబాద్ మండలంలో సీఎం రేవంత్ రెడ్డి దిష్టిబొమ్మ దహన కార్యక్రమంలో ఉద్రిక్తత నెలకొంది. సీఎం దిష్టిబొమ్మను దహనం చేయటానికి ప్రయత్నించిన బీఆర్ఎస్ నాయకులను పోలీసులు అడ్డుకొన్నారు. ఈ సందర్భంగా మాజీ జడ్పీటీసీ కోట్ల మహిపాల్ మాట్లాడుతూ తెలంగాణ ఆడబిడ్డ, సబితాఇంద్రారెడ్డిని అవమానించిన సీఎం రేవంత్ రెడ్డి వెంటనే రాజీనామా చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ఎంపీపీ మహిపాల్ రెడ్డి, సింగిల్ విండో వైస్ చైర్మెన్ మల్కి రాజు, ఎంపీటీసీలు శంకర్ మదరప్ప, నారాయణ తదితరులు పాల్గొన్నారు

**ధారూరు:** మహిళల పట్ల అనుచిత వ్యాఖ్యలు చేసిన ముఖ్యమంత్రి వెంటనే క్షమాపణ చెప్పాలని, మాజీ మహిళా మంత్రులను ఉద్దేశించి మాట్లాడిన మాటలను వెంటనే ఉపసంహరించుకోవాలని, బీఆర్ఎస్ పార్టీ మండల అధ్యక్షుడు శ్రీకాంత్ రెడ్డి ఆధ్వర్యంలో మండల కేంద్రంలో నిరసన కార్యక్రమం చేపట్టారు. పార్టీ సీనియర్ నాయకుడు వేణుగోపాల్ రెడ్డి మాట్లాడుతూ ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి భాష మార్చుకోవాలన్నారు. గతంలో పార్టీ మారిన ఎమ్మెల్యేలను రాళ్లతో కొట్టండి అని మాట్లాడిన రేవంత్ రెడ్డి ఇప్పుడు బీఆర్ఎస్ ఎమ్మెల్యేలను ఏ విధంగా పార్టీలోకి తీసుకుంటున్నారో సమాధానం చెప్పాలన్నారు. దమ్ముంటే వారితో రాజీనామా చేయించి మళ్లీ గెలిపించుకోవాలని సవాల్ చేశారు. తాను ఇప్పటికే మూడు పార్టీలు మారి ముఖ్యమంత్రి అయిన విషయం మర్చిపోయి మాజీ మహిళా మంత్రులు పార్టీ మారారని విమర్శించడం సరికాదన్నారు. . ఈ కార్యక్రమంలో నాయకులు రాములు, జయపాల్ రెడ్డి, అంజయ్య, రాజు, గోవిందరాజు గౌడ్ మాజీ ప్రజాప్రతినిధులు పార్టీ నాయకులు కార్యకర్తలు యువకులు పెద్ద ఎత్తున పాల్గొన్నారు

ధారూరు: రోడ్డుపై బైఠాయించి ఆందోళన చేస్తున్న బీఆర్ఎస్ నాయకులు

కొడంగల్ నియోజకవర్గం దౌల్తాబాద్‌లో..

# ఎస్సీ వర్గీకరణకు సానుకూల తీర్పుపై సంబురాలు

పరిగి: అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న నాయకులు

పెద్దేముల్ : మండల కేంద్రంలో బాబాసాహెబ్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులర్పిస్తున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

పరిగి, ఆగస్టు 1: ఎస్సీ వర్గీకరణకు సంబంధించి సుప్రీంకోర్టు సానుకూలమైన తీర్పు ఇచ్చినందున పరిగిలో ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల ఆధ్వర్యంలో సంబురాలు నిర్వహించారు. ఈ మేరకు అంబేద్కర్, బాబూ జగ్జీవన్‌రామ్ విగ్రహాలకు పూలమాలలు వేసి ఒకరికొకరు స్వీట్లు తినిపించుకొని సంబురాలు చేసుకున్నారు. ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ మందకృష్ణ మాదిగ నేతృత్వంలో వర్గీకరణ కోసం అనేక ఉద్యమాలు చేసి ఏబీసీడీ వర్గీకరణకు బీజం వేశారన్నారు. ఎస్సీ వర్గీకరణకు సుప్రీంకోర్టు సానుకూలమైన తీర్పుతో ఉపకులాలకు మేలు చేకూరుతుందన్నారు. కార్యక్రమంలో మార్కెట్ కమిటీ మాజీ చైర్మ న్ సురేందర్, ఉద్యోగ, ఉపాధ్యాయ సంఘాల నేతలు బుచ్చన్న, నరసింహరాజు, నరేందర్, నరసింహులు, లక్ష్మీనారాయణ, కరుణాకర్, రాజేందర్, శ్రీనివాస్, వెంకటప్రసాద్, అంజయ్య పాల్గొన్నారు.

**పెద్దేముల్:** దేశంలో ఎస్సీ వర్గీకరణ చేయాలని భారతదేశ అత్యున్నత న్యాయస్థానం సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పుతో రాబోయే రోజుల్లో దళిత జాతి బిడ్డలకు మంచి రోజులు రానున్నాయని పెద్దేముల్ మండల ఎమ్మార్పీఎస్ అధ్యక్షుడు కోడి కృష్ణ అన్నారు.గురువారం మండల కేంద్రంలో ఎస్సీ వర్గీకరణకు తీర్పు ఇవ్వడంతో రాజ్యాంగ నిర్మాత బాబాసాహెబ్ అంబేద్కర్,బాబు జగ్జీవన్‌రామ్‌ల విగ్రహాలకు పూలమాలలు వేసి నివాళుల ర్పించారు.ఈ సందర్భంగా పలువురు మాట్లాడుతూ ఎస్సీ వర్గీకరణతో ఎమ్మార్పీఎస్ చేసిన పోరాటానికి ఫలితం దక్కనుందని,రాబోయే రోజుల్లో దళిత జాతి బిడ్డలకు మంచి రోజులు రానున్నాయని,సుప్రీం కోర్టును తీర్పును తాము స్వాగతిస్తున్నామన్నారు.కార్యక్రమంలో మండల ఎమ్మార్పీఎస్ ఉపాధ్యక్షుడు ప్రకాశ్, నాయకులు బాల్‌రాజ్,రాజు,గోపాల్, కృష్ణ, రాజశేఖర్ పాల్గొన్నారు.

## ఎన్ఏఎస్ లో మెరుగైన ఫలితాలు సాధించాలి

పెద్దేముల్, ఆగస్టు 1 : జాతీయ సాధన సర్వే (నేషనల్ అచీవ్‌మెంట్ సర్వే–ఎన్ఏఎస్)–2024 పరీక్షలో ప్రభుత్వ పాఠశాలల విద్యార్థులు మెరుగైన ఫలితాలు సాధించే విధంగా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు విద్యార్థులను సంసిద్ధులను చేయాలని వికారాబాద్ జిల్లా అకాడమిక్ మానిటరింగ్ ఆఫీసర్ రామ్‌మస్తా అన్నారు. గురువారం మండల కేంద్రంలోని పెద్దేముల్ జిల్లా పరిషత్ బాలుర ఉన్నత పాఠశాలలో జరుగుతున్న ఉపాధ్యాయుల శిక్షణ కార్యక్రమాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి పరిశీలించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ 3,6,9 తరగతుల విద్యార్థులకు ఎన్‌సీఈఆర్‌టీ ఈ సంవత్సరం నవంబర్/ డిసెంబర్–2024లో గణితం సబ్జెక్టులో తెలుగు,ఆంగ్లం,ఉర్దూ మీడి యంలలో నిర్వహించే పరీక్షలో విద్యార్థులు మెరుగైన ఫలితాలను సాధించేలా ప్రతి ఒక్క ఉపాధ్యాయుడు కృషి చేయాలన్నారు. ఈ సంవత్సరం ఆగస్ట్, సెప్టెంబర్,అక్టోబర్లలో మూడు దఫాలు గా మోడల్ టెస్ట్‌ను కూడా నిర్వహించనున్నట్లు తెలిపారు.
కార్యక్రమంలో కాంప్లెక్స్ హెచ్ఎంలు సునీతా, నర్సింగ్‌రావు, శివకుమార్, జిల్లా ఎస్ఆర్పీ నాగ రాజు, ఆర్పీలు బందెప్ప, నర్సిరెడ్డి, ప్రియాంక, రమేశ్, ఉపాధ్యా యులు పాల్గొన్నారు.

## రుణమాఫీతో 1309 మందికి లబ్ధి

కులకచర్ల, ఆగస్టు 1: కులకచర్ల ప్రాథమిక సహకార సంఘంలో 1309 మంది రైతులకు 10.64 కోట్లు లబ్ధి చేకూ రుతుందని పీఏసీఎస్ చైర్మన్ కనకం మొగులయ్య, పీఏసీఎస్ సీఈవో బక్కారెడ్డి, కాంగ్రెస్ పార్టీ బ్లాక్ 2 అధ్యక్షుడు కర్రె భరత్ కుమార్ అన్నారు. గురు వారం వారు విలేకరులతో మాట్లాడుతూ రుణమాఫీ పూర్తి అయిన వెంటనే తిరిగి రైతులకు కొత్త రుణాలు ఇస్తామన్నారు. ఈ కార్యక్ర మంలో మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ వెంకటేశ్ పాల్గొన్నారు.

## 5న మంత్రుల రాక

బషీరాబాద్, ఆగస్టు 1 : ఈనెల 5న మండలానికి మంత్రులు కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి రానున్నట్లు గురువారం కాంగ్రెస్ నాయకులు ఒక ప్రకటనలో తెలిపారు. మండల కేంద్రం నుంచి జీవన్గి గ్రామం మీదుగా తాండూరు మండలం కరణ్ కోర్టు గ్రామం వరకు నిర్మించే బీటీ రోడ్డుకు, మండల కేంద్రంలో ఆర్ అండ్ బీ వసతి గృహం నిర్మాణానికి శంకుస్థాపన చేయనున్నట్లు కాంగ్రెస్ నాయకులు పేర్కొన్నారు.

## పాఠశాలను తనిఖీ చేసిన ఎంపీడీవో

బొంరాస్‌పేట, ఆగస్టు 1: మండలంలోని భోజన్నగడ్డతండా ప్రాథమిక పాఠశాలను గురువారం ఎంపీడీవో వెంకన్‌గౌడ్ తనిఖీ చేశారు. పాఠశాలలో చేపట్టిన అమ్మ ఆదర్శ పాఠశాల పనులను పరిశీలించారు. పనులు దాదాపుగా పూర్తి అయ్యాయని హెచ్ఎం విజయలక్ష్మి తెలిపారు. పాఠశాలలోని ఒక గదిలో నిర్వహిస్తున్న అంగన్‌వాడీ కేంద్రం వర్షం వస్తే నీరు కారుతుందని ఫిర్యాదు చేయగా ఆ గదిని ఎంపీడీవో పరిశీలించారు. నీళ్లు కారుతున్నప్పుడు గోడలు తడిసి విద్యుత్ షాక్ వచ్చే ప్రమాదం ఉన్నందున అంగన్‌వాడీ కేంద్రం నిర్వహిస్తున్న గదికి విద్యుత్ సరఫరా నిలిపి వేయాలని సూచించారు. విద్యార్థులకు నాణ్యమైన భోజనం అందించాలని హెచ్ఎంకు వెంకన్‌గౌడ్ సూచించారు.

## విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా బోధించాలి

పూడూరు, ఆగస్టు 2 : విద్యార్థుల సామర్థ్యాల ఆధారంగా బోధన చేయాలని మండల విద్యాధికారి హరిచంద్ర పేర్కొన్నారు. పూడూరు మండల పరిధిలోని మన్నెగూడ స్కూల్ కాంప్లెక్స్ సముదాయంలో రెండు రోజులపాటు మ్యాథ్స్ సబ్జెక్టు పై శిక్షణ నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హెచ్ఎంలు రత్న, పుష్ప, హనుమంత్ రెడ్డి తదితరులు పాల్గొన్నారు

## ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ బదిలీ

పూడూరు, ఆగస్టు 3 : పూడూరు మండల పరిధిలోని ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ సుధాకర్ రెడ్డి బదిలీపై వెళ్లారు. ప్రస్తుతం ఆయన వికారాబాద్ మండల్ సిద్ధులూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రానికి బదిలీపై వెళ్లారు. ఆయన స్థానంలో పూడూరు మండల మంచన్ పల్లి గ్రామంలోనీ పల్లె దవాఖాన లో పనిచేస్తున్న డాక్టర్ విక్రమ్ కు పూడూరు ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ గా అదనపు బాధ్యతలు ఉన్నతాధికారులు అప్పగించినట్లు తెలిపారు

# ప్రజల పక్షాన బీజేపీ పోరాటం

పరిగి, ఆగస్టు 1: ప్రజల ఆకాంక్షల మేరకు, ప్రజల పక్షాన బీజేపీ పోరాటం చేస్తుందని బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి పేర్కొన్నారు. గురువారం పట్టణ బీజేపీ అధ్యక్షుడు జి.బాలకృష్ణారెడ్డి అధ్యక్షతన జరిగిన కార్యవర్గ సమావేశంలో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి విజయభాస్కర్‌రెడ్డి మాట్లాడుతూ వచ్చే అసెంబ్లీ ఎన్నికల్లో గెలుపే లక్ష్యంగా ప్రజా సమస్యల పరిష్కారానికి పోరాటం కొనసాగిస్తుందన్నారు. పార్లమెంట్ ఎన్నికలలో చేవెళ్ల స్థానాన్ని బీజేపీ గెలుపొందడంలో పార్టీ నాయకులు, కార్యకర్తల కృషి ఉందన్నారు. బీజేపీని ఆదరించినందుకు ఆయన ప్రజలకు ధన్యవాదాలు తెలిపారు. పార్టీ కార్యకర్తలు అను నిత్యం ప్రజలలో ఉంటూ సమస్యల పరిష్కారానికి కృషి చేయడం ద్వారా పార్టీని మరింత బలోపేతం చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో బీజేపీ జిల్లా ప్రధాన కార్యదర్శి రాంచందర్, జిల్లా ఉపాధ్యక్షులు వి.రాముయాదవ్, జిల్లా కార్యదర్శి వి.పెంటయ్యగుప్త, అసెంబ్లీ కన్వీనర్ నరసింహ, జిల్లా ఓబీసీ మోర్చా ప్రధాన కార్యదర్శి శ్రీశైలం, మహిళా మోర్చా కార్యదర్శి వాణి, పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# నిషేధిత మందు డబ్బాల పట్టివేత

వికారాబాద్, ఆగస్టు 1: ఎస్పీ నారాయణ రెడ్డి ఆదేశాల మేరకు ప్రభుత్వ నిషేధిత గ్లైపోసాట్(గ్లైసిన్)గడ్డి మందు విక్రయిస్తున్నారనే సమాచారంతో గురువారం జిల్లా టాస్క్ ఫోర్స్ పోలీసులు, వికారాబాద్ పోలీస్ స్టేషన్ పరిధిలో స్థానిక పోలీస్ అధికారులతో కలిసి దాడులు నిర్వహించారు. ఈ దాడుల్లో వికారాబాద్ లోని లక్ష్మి వెంకటేశ్వర ఫర్టిలైజర్ షాపులో సుమారు 86,000 రూపాయల విలువైన 135 లీటర్లు, గుల్షాన్ బ్రదర్స్ షాపులో సుమారు 25,000 రూపాయల విలువ గల ప్రభుత్వ నిషేధిత గ్లైపోసాట్ (గ్లైసిన్ )స్వాధీనం చేసుకున్నారు. షాపు యజమానుల పైన వికారాబాద్ పోలీస్ స్టేషన్ లో కేసులు నమోదు చేసినట్లు జిల్లా టాస్క్ ఫోర్స్ ఇన్‌చార్జ్ ఇన్‌స్పెక్టర్ వెంకటేశం తెలిపారు.

నమస్తే తెలంగాణ క్లాసిఫైడ్స్

PUBLIC HEALTH CHEMICALS
టెమీ ఫాస్ 50% EC, మలాథియన్ 50% EC, పైరిత్రమ్ 2% EC, డెల్టామెత్రిన్ 1.25% ULV, MLO ఆయిల్, పైరోసిన్ ఆయిల్ etc. మునిసిపల్ కార్పొరేషన్స్‌కి, గ్రామ పంచాయతీలకి మరియు నగర పంచాయతీలకి సప్లై చేయబడును. డీలర్స్ మరియు మునిసిపల్ కాంట్రాక్టర్స్ సంప్రదించవలసిన నంబర్లు
9346771599, 8790185234, 9701298656

WANTED
★ హరేకృష్ణ హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం. జీతం: 16K to 18K, ఏజెంట్ కమీషన్ 6K. Ph: 9640258899 / 9640468899.
NT-325779-AII

గమనిక: క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధం లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్/డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

మన రాష్ట్రం మన పత్రిక
నమస్తే తెలంగాణ
Telangana Today
FOR LOCAL TO GLOBAL NEWS
పుట్టినరోజు, పదవీ విరమణ, వార్షికోత్సవ శుభాకాంక్షలు, వర్ధంతి, జయంతి, లీగల్ నోటీసులు మరియు ఇతర ప్రకటనల కొరకు
ఈ దిగువ తెలిపిన నెంబర్లపై సంప్రదించగలరు.
ప్రకటనల విభాగం సెల్: 80966 77655
వికారాబాద్/పరిగి/ శంకర్‌పల్లి, తాండూర్/కొడంగల్ : 80966 77668
ఇబ్రహీంపట్నం/మహేశ్వరం : 80966 77962